## గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో టీడీపీలోకి భారీ చేరికలు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం కసాపురం రోడ్డు నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పామిడి మండలం నెమలపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు 100కుటుంబాలు కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి గుంతకల్లు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలన విధానం మరియు గుమ్మనూరు జయరాం మీద అభిమానం తోనే పార్టీ లోకి చేరడం జరిగింది అని, కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో గుమ్మనూరు జయరాంను భారీ మెజారిటీ తో గెలిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో అధికారులంతా కష్టపడి పని చేయాలి



**: డివిజనల్ స్థాయి అధికారులు ఎన్నికల విధులకు సహకారం అందించాలి**

**: జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో అధికారులంతా కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని ఆర్డీవో కార్యాలయం వద్దనున్న డ్వామా సమావేశ మందిరంలో ఎన్నికల సన్నద్ధతపై సెక్టోరియల్, నోడల్ అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్లు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎక్కడా వైఫల్యం లేకుండా అధికారులంతా క్రమశిక్షణ, ప్రణాళికాబద్ధంగా, సమయపాలనలో పని చేయాలని ఆదేశించారు. శాంతియుతంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలన్నారు. డివిజనల్ స్థాయి అధికారులు ఎన్నికల విధులకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి సహకారం అందించాలన్నారు. అధికారులంతా రంగంలోకి దిగి ఎన్నికల కమీషన్ సూచనలను పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలోని క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లను వ్యక్తిగతంగా పరిశీలన చేయాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి ఒకేసారి ఈవీఎం కమిషనింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మూడు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒకేచోట ఉంటే సంబంధిత సెక్టోరియల్ అధికారులు, ఎస్హెచ్ఓ, తహసిల్దార్లు తనిఖీ చేయాలని, పోలింగ్ రోజు పరిస్థితి ఎలా ఉంటుంది అనేది ముందుగానే ఊహించి అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ రోజు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఫిర్యాదులు ఎక్కడ వస్తున్నాయో పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ కంట్రోల్ రూమ్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎంసిసి టీంలు, ఎన్నికలకు సంబంధించిన అధికారులకు ఎన్నికలపై అన్ని రకాల శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన ప్రతి ఒక్క నిబంధనలను, సూచనలను పూర్తిగా చదువుకుని అవగాహన చేసుకోవాలన్నారు. ప్రతి అంశంపై స్పష్టత ఉండాలని, ఎన్నికల్లో విధులు జాగ్రత్తగా చేయాలని ఆదేశించారు. స్వీప్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలని, ఎన్జీవోలను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని, ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ప్రభావవంతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓటర్లలో చైతన్యం వచ్చి ఓటు వేసేలా అవగాహన తీసుకొచ్చేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.

ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులు, ఎస్హెచ్ఓలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, ఆర్డిఓ జి.వెంకటేష్, డీఎస్పీ వీర రాఘవరెడ్డి, సిఐలు రెడ్డప్ప, క్రాంతి కుమార్, ధరణి కిషోర్, ప్రతాపరెడ్డి, సెబ్ సిఐ ఎల్లన్న, తహసిల్దార్ శివరామిరెడ్డి, ఏఈఆర్ఓలు, సెక్టోరియల్, నోడల్ అధికారులు, ఎంపిడిఓలు, అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారంలో ఫార్మర్ సైంటిస్ట్

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల నిబంధనల ప్రకారం వివిధ పార్టీల ఎన్నికల ప్రచారంలో అధికారులు సిబ్బంది పాల్గొనకూడదని తెలిసినా కొందరు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు. అయినా వారిపై ఎన్నికల అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామానికి చెందిన మహేష్ ప్రకృతి వ్యవసాయనికి చెందిన ఫార్మర్ సైంటిస్ట్ గా పనిచేస్తున్నాడు. అతను ఈ మధ్య కాలంలోనే జనసేన పార్టీ కండువా కప్పుకొని ప్రచారంలో పాల్గొన్నారు. దానితో పాటుగా కొన్ని రోజుల కిందట గుంతకల్లులో తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభంలో కూడా పాల్గొన్నారు. అంతేకాకుండా నిత్యం పార్టీ ప్రచారాలలో పాల్గొంటున్నాడు. అతను ఫార్మర్ సైంటిస్ట్ గా పని చేస్తూ ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం తీసుకుంటున్నాడు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రచారంలో వెళ్లకూడదని తెలిసిన వెళ్తూనే ఉన్నాడు. ఈ విషయం కొందరు అధికారులకు తెలిసిన ఎవరు పట్టించుకోవడం లేదు. ఇకనైనా ఎన్నికల అధికారులు అతనిపై చర్యలు తీసుకుంటే నిబంధనలు పాటించిన వారు అవుతారు లేదంటే నిబంధనలు గాలికి వదిలేసినట్టే.

## పవిత్ర ఉమ్రా యాత్రను రాజకీయం చేయవద్దు

▸▸ మొదటి పేజీ తరువాయి

రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటూ అసత్య ఆరోపణలు చేస్తున్న వారిని అల్లా హ్ కూడా క్షమించడు. ఇఫ్తార్ విందుకు హాజరైన మైనారిటీల పక్ష పాతి సీఎం జగనన్న గురించి మాట్లాడేవారు ఇఫ్తార్ కి, ఇఫ్తార్ విందుకి మధ్య తేడా తెలియని ముస్లింలు నా నియోజకవర్గంలో ఉన్నందుకు బాధపడు తున్నానన్నారు.ఎవరెన్ని మాట్లాడిన ముస్లిం లతో పాటు నియోజక వర్గ అభివృద్ధి కూడా వైఎస్ఆర్సిపితోనే సాధ్యమని మరోసారి ప్రజలందరికీ తెలియపరుస్తామని పేర్కొ న్నారు. వాలంటీర్ల వ్యవస్థను పనిచేయ కుండా చేసిన చంద్ర బాబుకు బుద్ధి చెప్ప డానికి ప్రతి అవ్వాతాత సిద్ధంగా ఉన్నార న్నారు. రాబోయే ఎన్ని కలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారం లోకి తీసుకురావడంతో పాటు సీఎం జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి షాకీర్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాష, వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాధిక్ భాష, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎంఐఎం పార్టీ నుండి టిడిపిలోకి చేరిన మైనార్టీ నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ మామా జిగ్న, ఎంఐఎం పట్టణ అధ్యక్షులు ఆ దిల్ తో పాటు 20 కుటుంబాల మైనార్టీలు టిడిపిలో చేరారు. పట్టణంలోని రహమత్ పురంలో గడిచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని కౌన్సిలర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. వైసిపి ప్రభుత్వం లో మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని రంజాన్ తోఫా మైనార్టీలకు రావాల్సిన పథకాలాన్ని రద్దుచేసి తీవ్ర అన్యాయం చేశారని ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి మైనార్టీలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. మా వార్డు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బాలకృష్ణ ని కోరారు మైనార్టీలు. ఇందులో భాగంగా చిలమత్తూరు మండలానికి చెందిన 100 కుటుంబాల మైనార్టీలు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో టిడిపిలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. తెలుగుదేశం పార్టీలోనే మైనార్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని త్వరలో జరిగే ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మైనార్టీలందరికీ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.



## జగనన్నకే జనం మద్దతు

▸▸ మొదటి పేజీ తరువాయి

శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. నార్పల మండలం నర్సాపురం, ఎస్ టీ కాలనీ, నిలితొట్టిపల్లి, దుగుమర్రి, తుంపెర, గంగనపల్లి, గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలసి ఆయన చేపట్టారు. గ్రామాల్లోని స్థానికులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగనన్న చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని వివరించారు. ఈ సంక్షేమం ఇలానే కొనసాగలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా మనమంతా గెలిపించుకోవాలని కోరారు. "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**వీరాంజనేయులు మాట్లాడుతూ...**జగనన్న పాలనలో సమాజంలో అన్నీ వర్గాలకు సమన్యాయం జరుగుతోందన్నారు. అందుకే అన్ని సామాజిక వర్గాల వారుఆయనకు అండగా నిలబడుతున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, తమకు నిజమైన మేలు చేసేది జగనన్నే అని గుర్తిస్తున్నారని వెల్లడించారు. నవరత్నాల పథకాల ద్వారా లబ్ధి పొందిన పేదలు భవిష్యత్తులో కూడా అవి సజావుగా కొనసాగాలంటే మళ్లీ జగనన్నని గెలిపించుకోవాలన్నారు. టీడీపీ ఎన్ని కుట్రలతో కూడిన దుష్ప్రచారాలు చేసినా 2024లో ముఖ్యమంత్రిగా జగనన్న అవడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటి పూట బడుల పని వేళలను మార్చాలి... ఎస్టియు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లాలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవు తున్నందున ఒంటి పూట బడుల నిర్వహణ వేళలు మార్చాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎ స్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా సాధారణ కంటే రెండు మూడు డిగ్రీల అధిక ఉష్ణోగ్రత నమోదవుతున్నదని, వడగాలులు వీచే అవకాశముందని హెచ్చరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు వడదెబ్బ బారినపడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా పాఠశాలలను ఉదయం 7:30 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించేలా పని వేళలను మార్చాలని డిమాండ్ చేశారు. వార్షిక పరీక్షల పని వేళలను ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# శ్రీ నెట్టికంటునికి నాలుగు గొడుగులు వితరణ



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు పట్టణానికి చెందిన పి. కోటేశ్వర్ ప్రసాద్ కాంట్రాక్టర్ మరియు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గుంతకల్లు వారు ఉత్సవాలకు సంబంధించి నాలుగు గొడుగులను ఆలయ ఈఓ యర్రంశెట్టి భద్రాజికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల అనంతపురం 7 బ్రాంచ్ లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే పర్వీన్ మేడం పర్యవేక్ష ణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీ ఎం సుబ్బారెడ్డి వచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అలంకరణ తీరు, పిల్లల ఆటపాటలు, నాటికలు అక్కడికి వచ్చిన పిల్లల తల్లిదం డ్రులకు,అతిథులను ఆనంద భరితులని చేసే విధంగా ఈ కార్యక్రమం మనోహరంగా సాగింది. తదనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో జరిగిన ఈ గ్రాడ్యుయేషన్ డే విశిష్టత ను తెలియజేస్తూ తన పాఠశాల జీవితంలో ఇటువంటి కార్యక్రమాలు ఉండేవి కావని తలుచుకున్నాడు. తన బాల్యంలోని లోటును ఏ విద్యార్థి జీవితంలోనూ ఉండకూడదని ఇటువంటి కార్యక్రమాలను తమ సంస్థలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని అక్కడకు వచ్చిన తల్లిదండ్రుల సమక్షంలో తెలియజెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ ప్రిన్సిపల్,సర్టిఫికెట్లను పర్వీన్ మేడం మరియు ఏ జీ ఎం సుబ్బారెడ్డి అందజేశారు. ఈ విద్యా సంవత్సరం దిగ్విజయంగా పూర్తి అవ్వడానికి కృషి చేసిన అధ్యాపకులకు,పిల్లల తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ పర్వీన్ మేడం ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ కోమలి, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి, డీన్ చంద్రమోహన్ ఇతర అధ్యాపకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.

# జిల్లాలో పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికలే లక్ష్యంగా పని చేద్దాం

▸▸ మొదటి పేజీ తరువాయి

భాగంగా కోడ్ అమల్లోకి వచ్చింది మొదలు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు... ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఏవిధమైన బందోబస్తు ప్రణాళికలు చేపట్టారో సమీక్షించారు. పోలింగ్ రోజున ఏదైనా అవాంఛనీయ ఘటన తలెత్తితే నిర్దేశిత క్విక్ రెస్పాన్స్ టైంలోగా సద్దుమణిచేందుకు లేదా మొగ్గ దశలోనే పరిష్కరించేలా బందోబస్తు స్కీం ఉండాలని సూచనలు చేశారు. జిల్లాలోని అత్యంత సమస్యాత్మక/ ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. బౌండోవర్లు చేసే సమయంలో నిష్పక్షపాతంగా ముందుకెళ్లాలి అని అన్నారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ కదలికలపై నిఘా ఉంచి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నాటక సరిహద్దుల్లో నిర్వహిస్తున్న చెక్ పోస్టుల సిబ్బందిచే కర్నాటకకు వెళ్లొచ్చే వాహనాలను లోతుగా చెక్ చేయాలన్నారు. కర్నాటక లిక్కర్, డబ్బు, చీరలు, తదితరాలు అక్రమంగా తరలించకుండా నిరంతర తనిఖీలు చేయాలి... సీజర్స్ పెంచాలి... ఓటర్లను ప్రలోభపెట్టే అక్రమాలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్టు గుండా వెళ్లొచ్చే రహదారులకు ప్రత్యామ్నాయంగా ఉన్న అడ్డదారులు, కాలినడక మార్గాలపై రూట్ వాచ్ పెట్టి అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈసమావేశంలో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, డీఎస్పీలు ఆంథోనప్ప, వీరరాఘవరెడ్డి, బి.శ్రీనివాసులు, శివభాస్కర్ రెడ్డి, సి.ఎం గంగయ్య, బి.వి శివారెడ్డి, మునిరాజ (ఏ.ఆర్), ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్ మరియు జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# విరాజ్ బిల్డర్స్ కు అండగా క్రీడాయి

▸▸ మొదటి పేజీ తరువాయి

అంతా కలిసి సుమారు 6.62 కోట్లకు అగ్రిమెంట్ చేసుకున్నామన్నారు.
అయితే ఇప్పుడు స్థలం యజమాని అడ్డంగా మాట్లాడుతున్నాడని వాపోయారు. గతంలో తనకు తెలియకుండా వేరే వారికి కొన్ని ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. ఆ విషయం అడిగితే తనపై దాడులు కూడా చేయడం జరిగిందన్నారు. దీనిపై 4వ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు అయిందని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు తనకు తెలియకుండా మరొక్కసారి ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని, లేకపోతే తనకుటుంబం అంతా రోడ్డున పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూ యజమాని ఇలా చేయడం సరైంది కాదని, అగ్రిమెంట్ ప్రకారం నడుచుకోవాలని క్రీడాయి అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

### ఉడేగోళం వాలంటరీలు

# మూకుమ్మడి రాజీనామా.. అంతర్యమేమిటి?



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం 43 ఉడే గోళం గ్రామ సచివాలయ వాలంటీర్లు 8మంది సోమవారం తమ పదవికి రాజీనామా చేసిన పత్రం ఇన్చార్జ్ ఎంపీడీవో గూడెన్నకు వాలంటీర్లు గణేష్, అంజలి, అంజేష్, కృష్ణవేణి, సురేంద్ర, జబీనా, రాధిక, రాజన్న అందరూ స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థనీ తీసుకువచ్చి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల ఇంటికి చేర్చేందుకు వాలంటరీ వ్యవస్థను తెచ్చాడన్నారు. మా వాలంటరీలతోనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న అనేక సంక్షేమ పథకాలను మొన్నటి వరకు అందజేశామన్నారు. ఎన్నికల సందర్భంగా టిడిపి వాలంటీర్లు పాల్గొన రాదని ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి మేము వెళ్ళకుడ దని ఆక్షేపణలు పెట్టారన్నారు. మేము వాలంటరీగా ఏ ఉద్దేశంతో మమ్మల్ని జగన్మోహన్ రెడ్డి పెట్టారో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి సేవలు చేస్తున్న మమ్మల్ని దూరం పెట్టడంతో వాలంటీర్లుగా మేము ఉండి ఏమి ప్రయోజనం ఏమని రాజీనామా చేసినట్లు తెలిపారు. కానీ వాలంటీర్లు మూకుముడిగా రాజీనామా చేస్తుండటంతో స్వచ్ఛందంగా సేవలు చేస్తామంటున్న వాలంటరీలు ఎందుకు ఇలా చేస్తున్నారు తెలియక ప్రజలు సతమతం అవుతున్నారు. వాలంటరీ గా ఉంటే ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వీలుండదనే రాజీనామా చేస్తే కార్యకర్తగా వాలంటరీలు ఎన్నికల్లో పాల్గొనవచ్చునని ఉద్దేశమా వేచి చూడాల్సిందే. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశవరెడ్డి, ఉడేగోళం వేమన్న తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో, ఈఓఆర్డి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి, గంగవరం, దుద్దేకుంట, అంకంపల్లి మరియు తగ్గుపర్తి గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా ఎంపీడీవో సుబ్బరాజు, ఈఓఆర్డి మాధవరెడ్డి తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సిబ్బంది హాజరు పుస్తకం ఆధారంగా చేసుకొని, బయోమెట్రిక్ అటెండెన్స్ లను పరిశీలించి, అనంతరం జీఎస్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకుగ్రామ సచివాల సిబ్బంది అందరూ సమయం పాలను తప్పక పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని అనాధికారంగా విధులకు ఎటువంటి పరిస్థితులలో గైరు హాజరు కాకూడదని అలా ఎవరైనా గైర్హాజరు అయినా సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ సుధాకర్, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు జగదీష్, రామ్మూర్తి మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల కేంద్రంలోని కదిరి- మదనపల్లి రోడ్డు లోని హెచ్ పి పెట్రోల్ బంక్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా బ్లాక్ కలర్ స్కార్పియో తనకల్లు వైపు నుంచి రాగా దానిని చెక్ చేసి అందులో ఉన్న 80 హైవార్డ్స్ విస్కీ 90 ఎం.ఎల్, ఓల్డ్ అడ్మిరల్ మూడు ఫుల్ బాటిల్ ను సిజ్ చేసి ఎన్ పి కుంట మండలం ఎదురుదోనకు చెందిన డ్రైవర్ ఈశ్వరయ్య చలపతి అరెస్ట్ చేసినట్లు ఎస్సై లింగన్న తెలిపారు. ముద్దాయి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# కార్యకర్త మృతికి నివాళి అర్పించిన నవీన్



శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండలం ములకలేడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కావలి చిత్తప్ప అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ జనసేన కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అల్లుడు నవీన్ గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబాన్ని పరమార్శించి తెలుగుదేశం పార్టీ తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### హనిమరెడ్డి పల్లి గ్రామంలో

# వాలంటీర్లు రాజీనామా

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలోని హనిమిరెడ్డి పల్లి గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న వాలంటీర్లు మూకుమ్మిడిగా రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను హనిమరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కు అందజేశారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా ఉంటూ సేవలందిస్తున్నామని అలాంటి మాపై ప్రతిపక్షం వారు లేని పని నిందలు వేస్తున్నారని అందువలన వాలంటీర్ పోస్ట్ కు రాజీనామా చేసి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డి, విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# కలిసి పని చేద్దాం.. కూటమి ప్రభుత్వాన్ని నిర్మిద్దాం..

▸▸ మొదటి పేజీ తరువాయి

వివరిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో జనసేన నాయకులు కార్యకర్తలు కూటమి అభ్యర్థుల విజయానికి దోహదపడుతారని... పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడిచి ప్రజా ప్రభుత్వ స్థాపనకు కట్టుబడి పని చేస్తామని పునరుద్ఘాటించారు.

### క్రైస్తవులను, ముస్లింలను

# మభ్య పెట్టడం మానుకోండి

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజ్**

డి హీరేహాల్, మేజర్ న్యూస్ :



**బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూర్ నాగరాజ్**

గత ప్రభుత్వాలు ముస్లింలను, క్రైస్తవులను మబ్బు పెట్టడం మానుకోవాలని రాయదుర్గం బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా సూర్య మేజర్ న్యూస్ తో ఫోన్ ద్వారా సమాచారాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ముస్లింలను క్రైస్తవుల ను వారి స్వార్థం కోసం వాడుకొని వదిలేయడమే కాకుండా, ఎన్నికల సమయంలో క్రైస్తవులకు ముస్లింలకు విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేసి ఓట్లను ఆకర్షించుకోవడం మానుకోవాలని ఆయన అన్నారు. గత రెండు రోజుల క్రితం రాయదుర్గం పట్టణంలోని క్రైస్తవులతో కూటమే అభ్యర్థి కాలు శ్రీనివాసులు ఓటర్లను ప్రభావితం చేసే విధంగా, డబ్బులతో ఓటర్లను కొనుగోలు చేస్తున్న విషయాన్ని మేము గమనించామన్నారు.
క్రైస్తవులను ముస్లిం కులస్తులు వారి ఆత్మ గౌరవాన్ని డబ్బుతో మీరు కొనడం సాధ్యం కాదన్నారు. ముస్లింలు క్రైస్తవులు రాయదుర్గం నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ వైపే ఉన్నారని చిందనూరు నాగరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినాయకుడు బిజెపితో పొత్తు పెట్టుకోవడం వలన మైనార్టీ ముస్లింలు, క్రైస్తవుల కులస్తులు, ఆ పార్టీని నమ్మే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడే బీఎస్పీ నాయకున్ని ఎన్నుకొని, ప్రజా శ్రేయస్ కు అహర్నిశలు పాటుపడే వ్యక్తులను ఎన్నుకోవాలని ఆయన రాయదుర్గం ప్రజలకు పిలుపునిచ్చారు.

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** విజయవాడ, ఏపీ సెక్రటేరియట్ లోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి సోమవారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ ద్వారా వేతన ఉత్పత్తి, వేసవిలో విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్), జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయంలో, మున్సిపల్, మండల కేంద్రాల్లో కమాండ్ కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ లకు వస్తున్న ఫిర్యాదుల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవిలో జిల్లాలో భూగర్భ జలాలు 7 నుంచి 14 మీటర్ల లోతు వరకు చేరుకున్నాయన్నారు. బోర్ వెల్స్, పైప్ లైన్స్ మరమ్మతులకు సంబంధించి ఎప్పటికప్పుడు పునరుద్ధరణ పనులు చేపడుతున్నామన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి ఎక్కడైనా సమస్యలు ఎదురైనా వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు చేపడతామన్నారు.

అనంతరం జిల్లాలో రోజుకు ఒక లక్ష కూలీలు ఉపాధి హామీ పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఎస్టీసి ఆనంద్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ రెడ్డి, ఎన్ఐసి డిఐఒ రవిశంకర్, హెచ్ఎల్సీ ఎస్ఈ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన కార్యాలయానికి విచ్చేసిన టిడిపి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ...

### మద్దతు కోరుతూ జనసేన అధ్యక్షులు టిసి వరుణ్ కు సన్మానం...

### కూటమి అభ్యర్థుల విజయానికి సహకరిస్తాం.. వరుణ్ పునరుద్ఘాటన

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రామ్ నగర్ జనసేన పార్టీ కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ సోమవారం విచ్చేశారు. జనసేన అధ్యక్షులు టిసి వరుణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి తన విజయానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ... జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థుల విజయంలో జనసేన పాత్ర గణనీయంగా ఉంటుందన్నారు. అనంతపురం పార్లమెంట్ వ్యాప్తంగా అని నియోజకవర్గాల్లో మా సహకారం మీకు అందిస్తామని వరుణ్ పునరుద్ఘాటించారు. అనంతరం వరుణ్ను టిడిపి ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. అలాగే అంబిక లక్ష్మీనారాయణ ను జనసేన పార్టీ తరపున వరుణ్ సత్కరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు ఇంఢ్ల కిరణ్ కుమార్, సిద్దు, అవకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, ఏ.సి.ఎఫ్ వ్యవస్థాపకులు నేత్ర శీన, నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, సంపత్, బళ్ళారి అశోక్, ఆకుల అశోక్, నాయకులు గొంది శ్రీనివాసులు, ఎంపీ.బాలన్న సీనియర్ అడ్వకేట్, నాగరాజు, వరుణ్, దాలర్ మధు, హిద్దు, బళ్లారి అనిల్, నౌషాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.





# హెపటైటిస్ బి వాక్సినేషన్

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక దినోత్సవం రోజున జరుపుకుంటాము. ప్రపంచ ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడానికి ఈరోజును జరుపుకుంటాము. ఈరోజును జరుపుకోవడానికి ప్రతి ఒకరికి ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని ప్రచారం చేయడానికి మరియు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ యొక్క విజయాలను గుర్తించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ కలిసి ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. 2024వ సంవత్సరం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ యొక్క 76వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది. మరియు 2024 సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క థీమ్ ఏమిటంటే నా ఆరోగ్యం నా హక్కు ఇది ప్రాథమిక మానవ హక్కు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ మన అందరి హక్కు అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఎఫ్ ఎన్ ఓ, ఎం ఎన్ ఓ, డైట్ సిబ్బంది మరియు పెస్ట్ సిబ్బందికి మొత్తం 350 మందికి హెపటైటిస్ బి వాక్సినేషన్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరెంటెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఈ వాక్సినేషన్ ప్రోగ్రాం చేయడం ద్వారా హెపటైటిస్ బి జబ్బు రాకుండా అరికట్టవచ్చు అని చెప్పారు. డిప్యూటీ ఆర్ఎంఒ డాక్టర్ జి హేమలత మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బంది ఆరోగ్య సంరక్షణ మా బాధ్యత మరియు వ్యాక్సినేష న్ అడిగిన వెంటనే అందరికీ సప్లై చేసినటువంటి ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ అభినందనలు తెలియజేశారు. డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందు ఉంటామని సిబ్బంది అందరికీ మూడు డోసుల వ్యాక్సినేషన్ సప్లై చేస్తామని తెలియజేశారు. ఆర్ఎంఒ డాక్టర్ పద్మజా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ముందు ఎన్నో చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ రజిని, శోభా, నీలిమ, ప్రసన్న, రేష్మ మరియు హాస్పిటల్స్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అనంతలో కూటమి అభ్యర్థి ప్రసాద్ ను గెలిపిస్తాం..

### అర్బన్ నియోజకవర్గం ఆత్మీయ సమావేశంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి



మాట్లాడుతున్న జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ను గెలిపిస్తామని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి అన్నారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జనసేన రాయలసీమ ప్రాంతీయ మహిళా రీజనల్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో జనసేన నాయకులు వీర మహిళలు కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో జయరాం రెడ్డి మాట్లాడారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు అనంత అర్బన్ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ విజయానికి జనసేన సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. అనంతరం దగ్గుపాటి ప్రసాద్ జనసేన నాయకులు వీర మహిళలు కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ మీకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తన విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమం అనే పదం పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుంచి...

▸▸ మొదటి పేజీ తరువాయి



స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి ప్రతి ఒక్కదానికి టీడీపీ కట్టుబడి ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వం లాగా చెప్పింది ఒకటి.. చేసేది ఇంకొకటి ఉండదన్నారు. పింఛన్ల విషయంలో వైఎస్సార్సీపీ రాజకీయాలు చేసిందని.. కానీ వాస్తవం ఏంటన్నది వృద్ధులు వికలాంగులు గుర్తించారన్నారు. అమరావతి విషయంలో 29వేల మంది రైతులు భూములు ఇచ్చారని.. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి అమరావతిని నాశనం చేశాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఉద్యోగాల్లో, కాలేజీల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేసిందన్నారు. బీజేపీతో పొత్తు నేపథ్యంలో తమ పార్టీపై వైసీపీ నాయకులు విషం చిమ్ముతున్నారని.. కానీ వాస్తవం ఏంటన్నది చాలా మందికి తెలియదన్నారు. ముస్లింల కోసం గతంలో తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ మళ్లీ ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. వైసీపీ నాయకుల మోసపూరిత హామీలు నమ్మవద్దని సునీత సూచించారు...

### రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి ఆగని వలసలు...

రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ఆగడం లేదు. ప్రతి రోజు ఆ పార్టీ నుంచి ఎంతో మంది నాయకులు తెలుగుదేశం పార్టీలో వచ్చి చేరుతున్నారు. తాజాగా రామగిరి మండలం గరిమేకలపల్లి గ్రామం నుంచి 15కుటుంబాలు, కుంటిమద్ది నుంచి మూడు కుటుంబాల వారు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సునీత వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇన్ని రోజులు ఆపార్టీలో ఉండలేక ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడే మాకు స్వేచ్ఛ వచ్చినట్లైందని నాయకులన్నారు. వైసీపీ నుంచి రావాలనుకుంటున్న నాయకులు ధైర్యంగా తమ పార్టీలోకి రావచ్చని..మీరు ఎవరికీ భయపడాల్సిన పని లేదన్నారు. మేము ఎప్పటికీ మీకు అండగా ఉంటామన్న సంగతి మర్చిపోవదని పరిటాల సునీత అన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆమె నాయకులకు సూచించారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఉన్నాయి... గరికమేకలపల్లి గ్రామం నుంచి విశ్వనాథ్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, వీరేష్ రెడ్డి, ఓబయ్య, గోపాల్, శంకర్, యువరాజు, నాగరాజు, బుడ్డన్నగారి ఓబన్న, సురేష్, నాగరాజు యాదవ్, అంజి, శ్రీరామ్ యాదవ్ తదితరులు ఉన్నారు. కుంటిమద్ది నుంచి కరిదే ఆంజనేయులు, ఉప్పర చెన్నప్ప, మస్తాన్ బాబు తదితరులు ఉన్నారు.

# శ్రీ నెట్టికంటూనికి రూ.100116లు విరాళం అందజేత



**గుంతకల్లు, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారికి సంధ్యాల జిల్లా వాస్తవ్యులు ఎం పవన్ కుమార్ దేవస్థానం శాశ్వత అన్నదానముకు రూ.100116లు ( ఒక్క లక్ష నూట పదహారు రూపాయిలు) ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, దాతలు, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



జెడ్పీటీసీగా గుట్టూరు శ్రీరాములు ప్రజలకు అందించిన

## సేవలు మరువలేనివి మంత్రి ఉషాశ్రీచరణ్

**- శ్రీరాములన్న కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం**

పెనుకొండ, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండల జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషా శ్రీచరణ్ హుటాహుటిన గుట్టూరులోని వారి స్వగృహానికి చేరుకుని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్రగారు మరియు స్థానిక నాయకులతో కలిసి శ్రీరాములు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చుతూ జెడ్పీటీసీగా, బీసీ సీనియర్ నాయకులుగా శ్రీరాములు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివి అని, అందరినీ ఎంతో ఆప్యాయతతో పలకరించే శ్రీరాములు అన్న అకాల మరణం తనని తీవ్రంగా కలచి వేసిందని, వారి మరణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

## పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత రెడ్ డ్రాప్స్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో సంస్థ సభ్యులు త్యాగరాజు , సాయి, నూర్ మహమ్మద్,ముఫ్రాన్ సహకారంతో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కా తోఫా ఉచిత రేషన్ (నిత్యావసర సరుకులు) సోమవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిధులుగా మస్జీదే సిద్ధిఖియా ఇమామ్ ఇమ్రాన్ రజ్వి , ట్రస్ట్ ఛైర్మన్ సర్దార్ వలి పాల్గొని తోటి వాళ్ళకి దాన ధర్మాలు చేసి మన సంతోషాలలో మన పక్కవారిని కూడా కలుపుకోవడం ఆనందించాల్సిన విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ లీగల్ అడ్వైజర్ త్యాగ రాజు , స్టార్ మెడికల్స్ అధినేత వలి ,షేక్ష వలి ,సామాజిక కార్యకర్తలు షోకత్ అలి ఖాన్ , నూర్ బాబా , సంస్థ సభ్యులు మహమ్మద్, బాబ్జాన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి..

**- టీడీపీ ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారధి**



పెనుకొండ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అయితేనే ఏపీకి అభివృద్ధి అని హిందూపురం పార్లమెంటు టిడిపి, బిజేపి, జనసేన అభ్యర్థి బికే పార్థసారథి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీకి సంపద సృష్టించడం తెలుసని, అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడాని టీడీపీ కట్టుబడి ఉందన్నారు. గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ అరాచకాలు శృతి మించాయి. మైనారిటీలకు 4% రిజర్వేషన్ల అమలుకు తెలుగుదేశం పార్టీ హామీ ఇస్తుంది. 2014-2019 మధ్యకాలంలో టీడీపీ సుప్రీం కోర్టులో కూడా దీని కోసం పోరాడింది. ముస్లింల కోసం గతంలో తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ మళ్లీ ప్రారంభమవుతాయి. పేద ప్రజలకు టీడీపీ హయాంలో 12 లక్షల 50 వేల టిడ్కో ఇళ్లు కట్టించాము. జగన్ రెడ్డి రాష్ట్రంలోకి గంజాయి, జె బ్రాండ్ మద్యం, డ్రగ్స్ తీసుకొచ్చారు. ప్రతి కిరాణా షాపులో గంజాయి దొరుకుతుంది. వైఎస్ఆర్‌సిపి నాయకులు అమ్ముతున్నారు. రక్షిత మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికి తాగునీరుని అందిస్తాము. అధికారంలోకి వచ్చిన వెంటనే చీప్ లిక్కర్‌ను నిషేధిస్తాం. జగన్ మోహన్ రెడ్డి చీప్ లిక్కర్ వల్ల ప్రజల ఆరోగ్యం పాడైపోయి ఆసుపత్రి పాలవుతున్నారు.

మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే

# చట్టం చేతిలో ఎవరూ తప్పించుకోలేరు..

**- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ - కన్న కూతురిపై అత్యాచారానికి ఒడిగట్టిన కామాందుడికి జీవితఖైదు... రూ. 2,500/- జరిమాన**

**- బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ఫోక్సో కోర్టు తీర్పు వెల్లడి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టం చేతిలో ఎవరూ తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడే కామాంధులకు కనువిప్పు అయ్యేలా గౌరవ ఫోక్సో కోర్టు తీర్పు వెలువరించింది. కన్న కూతురిపై అత్యాచారానికి ఒడిగట్టిన కామాందుడికి జీవితఖైదు... రూ. 2,500/- జరిమాన విధించడం తో పాటు బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ఫోక్సో కోర్టు తీర్పు వెల్లడించింది. వివరాలు... జూలై 4 2020 వ తేదీన. ..తాడిపత్రి పట్టణానికి చెందిన 13 సంవత్సరాల బాలికపై స్వయాన ఆ అమ్మాయి తండ్రి మద్యం మత్తులో అత్యాచారం చేశాడు. తాడుతో ఆ బాలిక చేతులు, కాళ్లు కట్టేసి అఘాయిత్యం చేశాడు. పొలం పనులకు వెళ్లిన ఆ అమ్మాయి తల్లి ఇంటికొచ్చాక జరిగిన అత్యాచారం గురించి ఏడుస్తూ వివరించింది. బాధితురాలి తల్లి పిర్యాదు మేరకు తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్లో అప్పటి సి.ఐ తేజోమూర్తి కేసు క్రైం నంబర్ 567/2020 నమోదు చేశారు. అప్పటి తాడిపత్రి డీఎస్పీలు .శ్రీనివాసులు, వెంకట శివారెడ్డి ఈ కేసును దర్యాప్తు చేసి, విచారణ అనంతరం స్పెషల్ ఫోక్సో కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. గౌరవ కోర్టు వారు,14 మంది సాక్షులను విచారించి నేరం రుజువైనందున ఈరోజు జడ్జి రాజ్యలక్ష్మి నిందితుడికి జీవిత ఖైద జైలు శిక్ష, రూ. 2500 /- జరిమానా విధించారు. బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం చెల్లించేలా తీర్పు వెలువరించారు. ఈ కేసులో స్పెషల్ పిపీ విద్యాపతి ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి సరైన శిక్ష పడేలా దర్యాప్తు చేసిన అప్పటి తాడిపత్రి డీఎస్పీలు ఎ.శ్రీనివాసులు, బి.వి శివారెడ్డిలను, స్పెషల్ పీ పీ విద్యాపతిలను జిల్లా ఎస్పీ అభినందించారు. కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుళ్లు నాగార్జున ,.రజాక్, రాజశేఖర్ లు సాక్షులను సకాలం లో హాజరుపరచి, నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేశారు. గౌరవ రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వుల మేరకు కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇస్తున్నామని... చిన్నారుల పై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ హెచ్చరించారు.

# ముస్లింల పక్షపాతి చంద్రబాబు..

**- బుక్క పట్నం ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ పత్తి చంద్రశేఖర్**



బుక్కపట్నం మేజర్ న్యూస్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముస్లింల పక్షపాతి అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు టీడీపీ ఎల్లప్పుడూ ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటుందని అన్నారు. ఆ అల్లా దయ వల్ల చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి క్యాబినెట్ లో నాకు మైనార్టీ మంత్రి గా అవకాశం ఇచ్చినందుకు ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పాటు పడ్డానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అంతకు ముందు బుక్కపట్నం లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పెద్ద ఎత్తున ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ,పల్లే రఘునాథ్ రెడ్డి కోడలైన పల్లె సింధూర రెడ్డిని పుట్టపర్తి టీడీపీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలవాలనీ అల్లా ను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ టిడిపి హయాంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమైందని ,రాబోయే ఎన్నికల్లో మనమంతా కలిసి కట్టుగా నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర ను , రాష్ట్రంలో చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముస్లిం ల పక్షపాతి చంద్రబాబు అన్నారు. జగన్ పాలనలో ముస్లిమ్ వర్గాలు ఎంతో ఆర్థికంగా వెనుకబడినట్లు తెలిపారు. ఈ పుట్టపర్తి నియోజకవర్గంలో ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ముస్లిం మైనార్టీలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. నయా పైసా కూడా ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం నుంచి వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తీసుకరాలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జన సేన ఇన్‌ఛార్జ్ పత్తి చంద్రశేఖర్, ముస్లిం వర్గానికి చెందిన మైనార్టీ నాయకులు మాణిక్యం బాబా, మహమ్మద్ రఫీ , సయ్యద్ బాషా, షర్ఫుద్దీన్, సైకిల్ షాప్ బాబా, సామకోటి అదినారాయణ, బాలు , వెంకట రాముడు, గంగాధర్ , నాగేంద్ర , రమేష్ ,యశోద రాయుడు ,లావణ్య జన సేన మండల కన్వీనర్ మహేష్ ,టీడీపీ ,జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మండలంలో వాలంటీర్ల రాజీనామాలు

అమడగూరు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ అన్న కోసం.. మేము సైతం అంటూ సోమ వారం మండలంలోని చిన్నగానిపల్లి, తుమ్మల, మహమ్మ దాబాద్ సచివాల యాలలోని వాలంటర్లు రాజీనా మా చేశారు. ఈ సంద ర్భంగా పలువురు వాలంటీర్లు మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిల గెలుపే లక్ష్యంగా పని చేస్తా మని వారు తెలిపారు. గత ఐదు సంవత్సరా లుగా పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో నిస్వార్ధంగా పనిచేశా మన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రతి కుటుంబానికి అందిం చడంలో మా పాత్ర ఎంతో ఉందన్నారు. రాబోయే రోజుల్లో నిరుపేదల సంక్షేమం కోసం గట్టిగా పని చేస్తామని వారు తెలిపారు. అనంతరం తమ రాజీ నామా పత్రాలను హాలో గ్రామ సచివాలయంలోని పంచాయతీ కార్యదర్శులకు అంద జేస్తామ న్నారు.



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: ప్రతి సంవత్సరం మాదిరిగానే సాయి ట్రస్ట్ వారు ఈ సంవత్సరం కూడా అరవింద నగర్ లోని మామూర్ మసీద్ నందు ఇఫ్తార్ విందును సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ ఏర్పాటు చేయడం జరిగింది. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ షిరిడి సాయి బాబా జీవించి వున్న రోజుల్లో కూడా హిందూ ముస్లిం ఐక్యత కొరకు శ్రీరామ నవమి సందర్భంగా లో జెండా పండుగ, చందనోత్సవం ఏర్పాటు చేయడమే కాకుండా తానే స్వయంగా వివిధ పదార్థాలను వండి భక్తులకు వడ్డించేవారని భిక్షాటన ద్వార మన కర్మలను తొలగించే వారని అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త భోదనలను ఆచరించడంలో ముస్లిం సోదరులకు ఎంతో ఉపయుక్తం. నెల రోజుల పాటు కటోర ఉపవాస దీక్షలో పవిత్ర ఖులాన్ ను పటిస్తూ వున్న ముస్లిం సోదరులకు ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సిబ్బంది నారాయణ నాయక్, డా.మురళీధర్, రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.



# ధర్మవరం ప్రజల కోసం.. సేవకునిలా పనిచేస్తా..

- ధర్మవరం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య తీరుస్తా
- పరిటాల శ్రీరామ్ సహకారం ఎనలేనిది
- ధర్మవరం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఘనమైన ప్రాశస్త్యం, వారసత్వ సంపద, ఘనమైన ఖ్యాతి కలిగిన ధర్మవరం నియోజకవర్గంలో మీతో కలిసి పనిచేయ డానికి, ప్రజలకు సేవ లు అందించడానికి రావడం భావిస్తు న్నానని, దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో జరు గుతున్న అరాచకాలు, గత ఐదు సంవత్సరా లుగా జరుగుతున్న దౌర్జన్యాలు దోపిడీలు అరికట్టడానికి భగవం తుడి వరములా భావిస్తున్నానని స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో సోమవారం నిర్వ హించిన కార్యకర్తల సమావేశంలో ధర్మవరం నియోజక వర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. జాతీయ పార్టీకి కేంద్ర స్థాయి కార్యదర్శిగా ఉన్న తాను.. సామాన్య కార్యకర్తగా సేవ చేస్తానన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో జరుగు తున్న అరాచకాలకు, దౌర్జన్యాలకు ఎదురు గా పోరాడుతూ, నియోజకవర్గ తెలు గుదేశం పార్టీకి బలం, కార్యకర్తలకు బలంగా ఈ రాష్ట్రంలో ఒక పోరాట పటిమగలిగిన వ్యక్తిగా నిలిచిన పరిటాల శ్రీరామ్ తో కలసి ప్రజాసేవ చేయ డానికి రావడం తన అదృష్టం అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, బిజెపి అధ్యక్షురాలు పురందరేశ్వరి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, నిర్ణయం మేరకు ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో అభివృద్ధికి రావడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాల వైకాపా లనలో రాష్ట్రంలో నెలకొన్న అరాచక దౌర్జన్య ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా రాష్ట్రం అన్ని రంగాలలో వెనకబడిందన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రజలను ఆశీర్వదిస్తూ, దీవెనలు అందిస్తూ, ముద్దుల కురిపిస్తూ, ప్రజలకు మోసపు హామీలు అధి కారం పొందిన జగన్మో హన్ రెడ్డి ప్రస్తుతం గట్టి పోలీసు బందోబస్తు చుట్టూ పరదాల మాటున సంచరిం చాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. ఇటువంటి అభివృద్ధి చేయకపోవడంతో ప్రజలలోకి నేరుగా రావడానికి జంకు తున్నారన్నారు. .మైనార్టీల కోసం పలు పథకాలు అమలు చేస్తున్నా మని, సుమారు 14 లక్షల మంది మైనార్టీ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో వారు నేడు స్వయం ఉపాధి పొందుతు న్నారన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో నెలకొన్న అవినీతి అరాచక, దౌర్జన్యాలను బయటకి వాటి కారుకులైన వారికి చర్యలు తీసుకుంటా మన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తం గా నిరుద్యోగి ఉపాధి కల్పించడానికి కృషి చేస్తానన్నారు. ఢిల్లీకి గాని, శాసనసభకు గానీ తన సొంత పను లు నిమిత్తం వెళ్ళనని, ప్రజా సంక్షేమం సమ స్యల పరిష్కారం, వారి అభివృద్ధి కోసం, వారి దూతగా మాత్రమే వెళతానని ఈ సంద ర్భంగా ఆయన చెప్పారు. ధర్మవరం సమగ్ర అభివృద్ధి కోసం మీ అందరి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, కదిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పార్థసారథి, సోమల ప్రకాష్, టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్, పట్టణ ఇన్చార్జ్ మనోహర్, కనుమ చంద్ర, సుర్యసేఖర రాజు.గోపాలరెడ్డి.పటిరెడ్డి, పలు గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతి

## - వైసీపీ యువనేత జుబేర్ వెల్లడి



హిందూపురం మేజర్ న్యూస్: వైయస్సార్సీపి పరిపాలన కుల, మత ,పార్టీలకు అతీతంగా సాగిందని అందులో సీఎం జగన్ మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారికి అన్ని విధాలసహాయ సహకారాలు అందించి మైనార్టీల పక్షపాతగా నిలిచారని హిందూపురం వైసీపీ యువనేత జుబేర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ టిడిపి మాయమాటలకు తలొగ్గి వైసీపీకి రాజీనామా చేసి జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు చాలా అన్యాయం చేశారని చేసిన ఆరోపణలు యువనేత తీవ్రంగా ఖండించాడు, హిందూపురం పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు రాయలసీమ ఐజీగా పనిచేసిన షేక్ మహమ్మద్ ఇక్బాల్ ను వైసీపీ లోకి ఆహ్వానించి 2019లో హిందూపురం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దింపడం జరిగిందన్నారు, అయితే ఎమ్మెల్యే బాలకృష్ణ చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ ఆయనకు మనో ధైర్యం ఇస్తూ హిందూపురానికి ఇంచార్జ్ గా నియమిస్తూ రెండు మార్లు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు, దీన్నిబట్టి నీకు ఏమి అన్యాయం చేశారు, ముస్లింలకు ఏరకంగా అన్యాయం చేశారో ఒకసారి గుర్తుంచుకొని మాట్లాడాలని ఆయన ప్రశ్నించారు, కుల సమీకరణలో భాగంగా బీసీకి చెందిన దీపిక మహిళకు సమన్వయకర్తగా నియమిస్తూ ఆమెకే అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది , ఇలాంటివన్నీ మరిచి తమ స్వార్థ ప్రయోజనాల కోసం వైసిపికి గుడ్ బాయ్ చెప్పి టిడిపి లోకి వెళ్లి అన్ని విధాల నిన్ను గుర్తించిన వైసీపీకి ,సీఎం జగన్మోహన్ రెడ్డికి విమర్శించడం పద్ధతి కాదన్నారు, ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేసే బిజెపి ప్రభుత్వం అమల పరిచిన సిఏఏ, ఎన్ ఆర్ సి నల్ల చట్టాలకు సీఎం జగన్మోహన్ రెడ్డి పూర్తి వ్యతిరేకమన్నారు. మైనార్టీలకు అన్ని విధాలుగా అన్యాయం చేసే బిజెపితో జతకట్టిన టిడిపిలోకి వెళ్లడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని జుబేర్ పేర్కొన్నారు.

## విద్యార్థికి తీవ్ర గాయాలు..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

నగరంలోని కృష్ణదేవరాయల నగరపాలక సంస్థ పాఠశాలలో సోమవారం ఉదయం నందకిషోర్ అనే విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి ఆడుకుంటుండగా ఒక్కసారిగా కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో అతనిని వారి తల్లిదండ్రులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున గాయమైన కనీసం పట్టించుకోలేదని తమకు తెలియజేశారని వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. విద్యార్థికి తీవ్ర గాయాలు అవడంతో హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే చిన్నారికి తీవ్ర గాయం అయినట్లు మెరుగైన వైద్య చికిత్సలను అందిస్తున్నామని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు.



## విలేకరిపై తెలుగుదేశం పార్టీ నాయకుల దాడి..

### టిడిపి వర్గీయులు దాడికి పాల్పడ్డారు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

అనంతపురం నగరంలోని ఎస్ ఆర్ గ్రాండ్ లో సోమవారం తెలుగుదేశం పార్టీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన నగరానికి చెందిన ప్రముఖ రిపోర్టర్ బాల తెలుగుదేశం పార్టీ నాయకులు విచక్షణ రహితంగా దాడికి పాల్పడినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తాను బండారు శ్రావణి శ్రీ తో మాట్లాడుతుం డగా ఒక్కసారిగా టీడీపీ నేతలు నారాయణస్వామి మరో నలుగు రు తనపై దాడి చేసి గాయప రిచినట్లు ఆవేదన వ్యక్తం చేశా డు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగి న దాడి అని ఆయన తెలిపారు.



## అగ్నికి ఆహుతైన దానిమ్మ తోట



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చీకటిమానిపల్లి గ్రామ పంచాయతీ పోక నాటువారిపల్లిలో రైతు పిఆర్ వెంకట రెడ్డి పొలంలోని దాని మ్మ తోట సోమవారం అగ్నికి ఆహుతి అయింది. తోట లో దాదా పుగా 50 దానిమ్మ చెట్లు, స్ప్రిక్లర్లు, తోట కంచతో పాటు, షెడ్డు అగ్ని ప్రమాదం లో పూర్తిగా కాలిపోయాయి. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ఎవరో ఆకతాయిలు తోటకు నిప్పు పెట్టడంతో అగ్ని భారీగా వ్యాపించింది. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వ డంతో వారి సహకా రంతో అగ్ని అదుపులోకి రావడం జరిగింది. దాదాపుగా 3 లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ప్రభుత్వమే నన్ను ఆదుకోవాలని కోరారు.

## నల్లమాడలో పోలీస్ కవాతు..



నల్లమాడ,మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం నల్లమాడ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ జవాన్లు, నల్లమాడ సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది కవాతు నిర్వహించారు. త్వరలో అసెంబ్లీ లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిగేలా చర్యలు చేపట్టడం జరుగుతోందని సీఐ తెలిపారు. అందులో భాగంగానే నల్ల మాడలు కవాద ప్రదర్శన నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరికీ శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకంక్షలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలకు, రాజకీయ పార్టీ నాయకులకు శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాం క్షలను మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కురుకురు నిరంజన్ రెడ్డి తెలిపారు. పాడి పంటలు తో మండ లంలోని రైతన్నలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండా లని శ్రీ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామీ నీ వెడుకుంటునట్లు తెలియజేశారు. అన్ని ప్రభుత్వ, అధికారు లకు, రాజకీయ పార్టీ నేతలకు, మిత్రులకు, ప్రతిఒక్కరికి ఉగాది శుభాకంక్షలు తెలిపారు.

## శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### - మండల కన్వీనర్ రాజశేఖర్



నల్లచెరువు, మేజర్ న్యూస్: నల్లచెరువు మండల ప్రజలందరికీ శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు టీడిపి మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. ప్రజలకి, అధికారులకు, టీడిపి కుటుంబ సభ్యులుకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ అయురాగ్యల తో, సిరి సంపదలు. , సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి నీ కోరుకుంటున్నట్లు తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల గ్రామ సచి వాలయం అవరణం లో సోమవారం కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. తీవ్రమైన ఎండలు ఉండటం తో వివిధ పనులు నిమిత్తం సచివాల యంకు విచ్చేసే వారికి ఎటువంటి ఇబ్బం దులూ రాకుండా రెం డు కుండలు ఏర్పాటు చేసి మం చి ఫిల్టర్ నీటిని నింపడం జరుగుతుందని తెలిపారు. సచివా లయం లో చలి వేంద్రం ఏర్పాటు పై ఎంపిడి ఓ రానెమ్మ, కార్యదర్శి గంగాధర్ లకు పలువురు కృత్ఞతలు తెలిపారు.



# సొంత నిధులతో నీటి సరఫరా

**– నీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం**



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండలంలోని మల్ల మీదపల్లి పంచాయతీ నందు కోటూరు గ్రామం లో తలెత్తినటువంటి నీటి ఎద్దడిని తీర్చ డంలో అధికారులు ప్రజాప్రతినిధులు విఫలమయ్యారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సీఎం కొండయ్య ఆధ్వ ర్యంలో దాదాపు నెల రోజుల నుండి గ్రామం లో తలెత్తినటువంటి నీటి సమస్యను పరిష్కరించేందుకు సొంత నిధులు వెచ్చిం చి ట్యాంకర్లతో నీటిని గ్రామానికి సరఫరా చేస్తున్నారు. అదేవి ధంగా గ్రామంలోని పశువుల కోసం గ్రామ శివారులోని సహజ సిద్ధంగా ఏర్పడిన టువంటి దొన (గుం టలో) నందు కన్వీనర్ కొండయ్య సొంత బోరు బావి ద్వారా పశువుల దాహార్తిని తీర్చడం కోసం నీటిని అందుబాటులో ఉంచారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ రాజకీ య కక్ష సాధింపుల్లో భాగంగానే స్థానిక ప్రజాప్రతినిధులు నీరు అందించడంలో ప్రేక్షకు పాత్ర వహిస్తూ, అధి కార యంత్రాంగం కూడా నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తు న్నారని గ్రామస్తుల ఆరోపణ. సీఎం కొండయ్య గ్రామ ప్రజల దాహార్తిని తీర్చుతున్నారని ఆయనే లేకపోతే నీటి కోసం తాము అల మటించే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు

# దొన్నికోట సచివాలయ వాలంటీర్లు రాజీనామా



నల్లమాడ, మేజర్ న్యూస్ :పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం తమ వాలంటీర్ పోస్టులకు రాజీనామాలు చేసి నట్లు వారు తెలిపారు. పదవి ఉం డడంతో బహిరంగంగా ప్రచారం చేయడానికి వీలు కాక పోవడం చేత తమ వాలంటీర్ పోస్టుకు రాజీనామా చేసి నేరు గా ప్రచార కార్యక్ర మాలు పాల్గొనేందుకు తమంతట తామే పదవికి రాజీనామా చేసామని, నియో జక వర్గ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధి కారంలోకి రావాలని ఆకాంక్షలతో గ్రామా లలో ప్రచార కార్య క్రమం నిర్వహించినట్లు తెలిపారు.

# అక్కదేవతల ఆలయంలో ప్రత్యేక పూజలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని చల్లపల్లి పంచాయతీ గ్రామ సమీపాన వెలసిన శ్రీ అక్కదే వతల ఆలయంలో సోమవారం ఇనగ లూరు చెందిన జ్యోతి, బాబు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అని అక్కదేవతల దర్శనం కోసం వచ్చిన 300 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వెంకటేష్ తో పాటు తిరుపతి లక్ష్మీపతి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తులు పంపిణీ..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని దబు రువారిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యా యుడిగా పని చేస్తున్న నాగరాజు తన జన్మ దినం సందర్భంగా సోమవారం విద్యా ర్థులకు బట్టలు పంపిణీ చేశారు. పాఠశాలలో 20 మంది



విద్యార్థులు ఉండగా వారందరికీ బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, దానగుణం చాలా గొప్పదని ఇది అందరికీ రాదని ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఎంఈఓ రమణ పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాలు అరుదుగా జరుగుతుంటాయని ఇలాంటి మంచి వ్యక్తి మన పాఠశాలకు వచ్చి నందుకు చాలా సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళిరాజు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణ, ఉపాధ్యాయలు నాగరాజు, చంద్రమౌళి రాజు పాల్గొన్నారు.

# మడకశిరను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తా..

**– ఉమ్మడి పార్టీల అభ్యర్థి సునీల్**



మడకశిర మేజర్ న్యూస్ : జరుగుబోవు ఎన్నికల పోరులో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను పార్టీ అధినేత చంద్రబాబు ను యువత ఓటు ద్వారా అందలం ఎక్కిం చాలని తద్వారా మడకశిర ప్రాంతాన్ని అభివృద్ధిలో పరు గు లెట్టిస్తానని ఉమ్మడి పార్టీ ల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ పేర్కొన్నారు. బెంగళూరులో ఉంటున్న మడకశిర ప్రాంత దొక్కలపల్లి గ్రామ వలస యువ ఓటర్లు సోమ వారం పట్టణంలోని పార్టీ కార్యాల యంలో అభ్యర్థి సునిల్ ను ఆత్మీయంగా కలిశి సన్మానిం చారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతు రైతుల సంక్షేమ దృష్ట్యా మడకశిర నియోజ కవర్గానికి హంద్రీనీవా జలా లు తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయు డుకే దక్కిందన్నారు. అయితే వైయస్సార్సీపి ప్రభుత్వం గడిచిన 5 సంవ త్సరాల వ్యవధిలో మడకశిర నుండి అమరాపురం దాకా అన్ని చెరువులు నింపుతా మని ప్రగల్బాలు పలికి ఇప్పటిదాకా ఒక చెరువును కూడా నింపలేనటువంటి అసమర్థులుగా మిగిలిపో యారని విమర్శించారు. కావున రైతులు ఎదుర్కొం టున్న సాగునీటి ప్రధానసమ స్యను పరిష్కరించడంలో భాగంగా హంద్రీనీవా జలాలను ఈ ప్రాంతంకు తరలించి నియోజకవ ర్గంలోని అన్ని చెరువులను నింపాతామని తెలిపారు. నియోజకవర్గంలో వ్యవసా యంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పొత్తుల పార్టీ అధికా రంలోకి రాగానే తన తొలి అభివృద్ధి ప్రస్తానం వైపు అడుగులు వేస్తానన్నారు. ఈ ప్రాంతాన్ని పట్టిపీడి స్తున్న సమస్యలకు శాస్వత పరిష్కా రం ఒక్కటే నని అందరు కలసి కట్టుగా అభ్యర్థిగా నన్ను, తెలుగుదేశం పార్టీని ఓటు హక్కుతో గెలిపించుకుని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకుంటే ఖచ్చితంగా మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి అన్ని సహాయ సహకారాలు అందుతాయని యువతకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నుండి టిడిపి పార్టీలోకి చేరిన దొక్కలపల్లి నవీన్ కుమార్ ను సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి అభినందించారు.

# వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థికి సంపూర్ణ మద్దతు

**– ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ స్టేట్ కన్వీనర్ జుబేర్ సుల్తాన్**



**కదిరి, మేజర్ న్యూస్ :** పేద, ధనిక వంటి తార తమ్యాలు లేకుండా వారి జీవితకాలంలో ఎంతో మంది విద్యా ర్థులను ఉన్నత స్థానా లకు చేర్చే గురువులకు సమాజంలో ప్రత్యేకమైన స్థానం కలదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. సోమ వారం పట్టణంలోని బటర్ ఫ్లై పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కోకన్వీనర్ సుల్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనం తరం సుల్తాన్ మాట్లా డుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ సభ్యులు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలుపు తున్నామని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ నేను రావడానికి ఆలస్య మైనా ఇంత ఎండను తట్టుకుని ఎంతో ఓపిక చేసుకుని చంటి పిల్లలతో ఈ సమావే శానికి హాజరైన ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు కృతజ్ఞుడనై ఉంటానన్నారు. వృత్తిరీత్యా ఎంతోమంది కుటుంబ సభ్యులతో అనుబంధం కలిగిన మీరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం జగన న్నను రెండవ సారి ముఖ్యమంత్రిని చేయడానికి మీ వంతు కృషి చేయాలని కోరుతున్నాను. నేటి నుంచి ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యు లకు ఏ అవసరం ఉన్నా. ఏ సమ యంలోనైనా మీకు అండగా ఉంటాను. మీరు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసు కువెళ్లి వాటి పరిష్కా రానికి కృషి చేస్తాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి , యూని యన్ సభ్యులు జై చంద్ర విజయ భాస్కర్ జంషీర్ తదితరులు పాల్గొన్నారు , అదేవి ధంగా పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశా లల ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు, అధ్యాపకులు తదితరులు హాజర య్యారు.

# నారాయణ పాఠశాలలో ఉగాది వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని నారా యణ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను, ఉగాదివేడుకలు డీన్ రమేష్ బాబు, సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఎం సర్ఫరాజ్ ఖాన్ పటాన్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ముంద స్తుగా పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా పాఠశాల అలంకరణతో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉగాది పండుగ విశిష్టత, పండుగ ప్రాముఖ్యతను వివ రిస్తూ విద్యార్థిని విద్యా ర్థులకు క్లుప్తంగా తెలియజేశారు. అనం తరం విద్యార్థిని విద్యా ర్థులు తెలుగు సంప్రదాయాన్ని ఉట్టిపడేలా వేషధారణ అందరిని అలరించి ,ఆకట్టుకున్న విద్యార్థినీ విద్యార్థుల కు ప్రశంస పత్రాలను అందజేశారు. అనం తరం వారికి మిఠా యిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల అకడమిక్ డీన్ జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రెడ్డి హరిత, ఈ కిడ్స్ రాసినేని హరిత, ఈ చాంప్స్ నియామత్, ఉపాధ్యాయునీ ఉపాధ్యా యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా, పుట్టపర్తి నియోజ కవర్గ ఎమ్మెల్యే, ప్రస్తుత అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం ఆయన తనయు డు దుద్దుకుంట కిషన్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అధిక నిధులు తెచ్చి ఈ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభి వృద్ధి చేశారని, త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ రెడ్డిని అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఆయనకు నాయకులు, కార్యక ర్తలు స్థానిక సర్పంచ్ భర్త మజీద్, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజు నాయుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ చౌదరి, ఆ పంచాయతీలోని నాయకులు, నాగరాజు నాయుడు, స్థానిక ఎంపీటీసీ రమణ, ఇనగలూరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలు.. నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## – ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలి : ఎస్పి మాధవ్ రెడ్డి



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి తెలిపారు. హిందూపురం సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, సోమవారం సాయంత్రం హిందూపురం పట్టణంలో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ తో కలిసి అదనపు ఎస్ పి ఎన్ విష్ణు , డి.ఎస్.పి కన్జక్షన్ , బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, పోలీస్ , కేంద్ర సాయుధ బలగాలతో హిందూపురం పట్టణంలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడ డానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని నిర్భయంగా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర సాయుధ బలగాలకు జిల్లా ఎస్పీ ఎన్నికల విధులపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో, డి.ఎస్.పి కంజక్షన్, సిఐలు రియాజ్ అహ్మద్ ,ఈరన్న, వేణుగోపాల్ ,శ్రీనివాసులు , ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఆశీర్వదించండి...
# ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

## – ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్
## – గ్రామాలలో కందికుంటకు ఘన స్వాగతం

కదిరి, మేజర్ న్యూస్ : మీరంతా మంచి మనసుతో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సత్యసాయి జిల్లాలోని కదిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దామని టిడిపి బిజెపి జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం తలుపుల మండలంలోని నూతన కాల్వ పంచాయతీ తోగటవారిపల్లి ఎస్సీ కాలనీ నూతన కాలువలలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట కొనసాగించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రచార కార్యక్రమాన్నికి రావడంతో మహిళలు హారతులు పట్టి స్వాగతించారు. టిడిపి నాయకులు గ్రామస్తులు కందికుంటకు గజమాలు వేసి స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వచ్చా ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇంటింటికి వెళ్లిన కందికుంట వెంకట ప్రసాద్ కి ప్రజలు వారి సమస్యలను తెలుసుకోవడంతోపాటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తూ హామీలను ప్రజలకు వివరించారు. అనంతరం కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ మీకు ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి అయినా సరే వచ్చే ఆదుకుంటానని పేర్కొన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు చెప్పే మాయమాటలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో కేవలం ధనార్జనే ధ్యేయంగా పాలన కొనసాగించాలని మండిపడ్డారు. గొప్ప విజన్ అన్న నాయకుడు చంద్రబాబు అని మీ ఆయన సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వచ్చే ఓటమిదే విజయమని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపడితే తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైకో పాలన పోవాలని.. టిడిపి పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. మహిళల సంక్షేమానికి టిడిపి పార్టీ కట్టుబడి ఉందని అందుకోసమే అనేక హామీలను మహిళల కోసం ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. రైతులు నేడు పంటలు సాగు చేయలేని పరిస్థితిలో ఉన్నారని, కారణం జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ తో పాటు, నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులకు 4,000 పింఛన్ ఇవ్వడం జరుగుతుం దని తెలియజేశారు. సంక్షేమ పాలన రావాలంటే టిడిపికి ఓటు వేయాలని గ్రామాల ప్రజలను ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట కోరారు. కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఈద్గా మైదానంలో ఏర్పాట్లు పూర్తి చేశాం

## – నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రంజాన్ పండుగ సమీపిస్తున్న తరుణంలో నగరంలోని ఈద్గా మైదానం శుభ్రత పనులు పూర్తి చేశామని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డు ఈద్గా మైదానంను మైనార్టీ నేతలతో కలిసి మేయర్ వసీం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి ఇంకా చేపట్టాల్సిన పనులపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకొని ఈద్గా మైదానంలో ముళ్ళపొదలు,చెత్తా చెదారం తొలగింపు పనులు గత 10 రోజులుగా చేపట్టి పూర్తి చేయించామన్నారు. అదే విధంగా రంజాన్ పండుగ రోజు ఈద్గా మైదానంలో నీటి వసతి ఏర్పాటు చేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్ ,వక్ బోర్డ్ చైర్మన్ రిజ్వాన్,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బెగ్, కార్పొరేటర్ ఇషాక్ కో అప్షన్ మెంబర్ శంశుద్దిన్ నాయకులు దాదు, జావిద్,ఎ1 రఫీ,రియాజ్ పాల్గొన్నారు.

# ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్..

కదిరిటౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని కుటాగుల మజీద్ లో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా లు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రోజంతా ఉపవాస దీక్షలో ఉన్న మైనారిటీ సోదరులు సాయంత్రం ఆరున్నర గంటలకు దీక్షలు విరమించారు. ఉపవాస దీక్షల విరమించిన అనంతరం మసీదులో నిర్వహించిన రోజువారి ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు ప్రణీత్ రెడ్డి, సురేష్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనంతపురం జిల్లా ప్రజలకు ఉగాది పర్వదినం శుభాకాంక్షలు

## – నూతన తెలుగు సంవత్సరాదిలో అన్నీ శుభాలు జరగాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆకాంక్ష



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ప్రజలకు ఎస్పీ అమిత్ బర్దర్ ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన క్రోధి నామ తెలుగు సంవత్సరాదిలో జిల్లా ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని... ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ప్రశాంత జీవనం గడపాలని ఆకాంక్షించారు. తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదుల సమ్మేళనమే ఉగాది పచ్చడి అని... సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని స్వీకరిస్తూ ఇంటిల్లిపాది ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జిల్లా ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు

## – జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు , జిల్లా పోలీసు సిబ్బందికి ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి శ్రీ క్రోధి నామ సంవత్సర తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది అంటే అందరికీ గుర్తు వచ్చేది తెలుగు పండుగ,ఈ ఉగాది పండుగతో అందరి జీవితాల్లో వెలుగులు రావాలని, చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులతో వెలుగొందాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది జరుపుకునే తెలుగువారి మొదటి పండుగ ఉగాది ,ఈ వేడుకలను కుటుంబ సభ్యులు అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి ఆకాంక్షించారు.

### నమ్మి సబ్ కాంట్రాక్ట్ ఇస్తే..

# డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారు..

### – న్యాయం చేయాలని బాధితురాలు లలితమ్మ ఆవేదన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా బిసి వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు యూనిఫామ్ స్టిచ్చింగ్ వర్క్ చేయటానికి గత 12 సంవత్సరాల అనుభవాన్ని పరిశీలించి అప్పటి అడిషనల్ సెక్రటరీ మురళి పరిమిషన్ ఇచ్చారని బాధితురాలు లలితమ్మ తెలిపారు. లలిత మ్మ సోమవారం విలేకరులతో మాట్లాడారు. తనకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో అనంతపురం బళ్లారి రోడ్డు కు వెళ్లే సమీపాన హేమ టెక్స్టైల్స్ ప్రొప్రైటర్ కె హేమలత భర్త పి నారా యణ రెడ్డి లకు ఒప్పందం కుదుర్చుకొని యూనిఫామ్ స్టిచ్చింగ్ లీజు పర్మిషన్ను అప్పగించాను. ప్రభుత్వ స్కూళ్లు, బిసి హాస్టల్ విద్యార్థులకు సరఫరా చేసిన రావాల్సిన పాత బిల్లు మొత్తం రూ పది లక్షలు ఇవ్వకుండా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా హేమ టెక్స్టైల్స్ ప్రొప్రైటరు హేమలత భర్త ఏఎస్ఐ నారాయణ రెడ్డి ఇద్దరూ కలిసి మా ఇంటికి వచ్చి తెలంగాణ రాష్ట్రం నుంచి బట్టలు స్టిచ్చింగ్ చేయడా నికి కాంట్రాక్టు తీసుకు వస్తే ఇంతకు మునుపు ఇవ్వాల్సిన రూ 10 లక్షలు ఇస్తామని చెప్పి నమ్మించారని. తెలంగాణ మహబూబుబ్ నగర్ జిల్లాల్లోని స్కూలుకు సంబంధించి 1 లక్ష 2వేల జతల స్కూల్ యూనిఫామ్ ఒప్పందం కుదుర్చుకొని జతకు రూ.10 ప్రకారం మాట్లాడుకునీ రూ.15 లక్షల 30 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ బిల్లు మొత్తం వచ్చింది కదా డబ్బులు మొత్తం ఇవ్వమని అడిగితే నాన్న దుర్భాషలు ఆడి ఇచ్చేది లేదు ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకోపో అని బెదిరించి భయాందోళనకు చేశారన్నారు. దీంతో గత ఎస్పీకి ఫిర్యాదు చేశాను. ఎస్పీ స్పందించి నారాయణరెడ్డి పై 420 కేసు చేయండి అని గత ఎస్పి అనంతపురం రూరల్ సీఐ కు రెపెర్ చేసినా ఏఎస్ఐ నారాయణరెడ్డి పై కేసు నమోదు చేయలేదని, పలుమార్లు తిరిగిన తనకు న్యాయం జరగలేదని లలితమ్మ కంటతడి పెట్టారు. జిల్లా ఎస్పీ స్పందించి సమస్యను పరిశీలించి తమకు న్యాయం చేయాలని విన్నవించారు. లేకుంటే ఆత్మహత్య శరణమని జిల్లా ఎస్పీ కు లలితమ్మ మొరపెట్టుకున్నారు.

## త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిఐ



మడకశిర మేజర్ న్యూస్ : త్రైత సిద్ధాంత తెలుగు శకం యుగాది శకం తెలుగు క్యాలెండర్ సోమవా రం పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ రాజ్ కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆమిదా ల గొంది కమిటీ అధ్యక్షుడు ఆదెప్ప శ్రేష్టి మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవ ద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగిందని ఆయన వివరిం చారు. ఈ కాలసూచికలో చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమ స్యకు పరిష్కార మార్గాలు చూపే భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుప రిచిందని తెలిపారు.అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్ ను పలువురు ప్రముఖులు సి డబ్ల్యూ సి సభ్యులు రఘు వీరా సతీమణి సునీతమ్మకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, తాసిల్దార్ వెంకటేష్ , తదితరులకు అందజేశారు. క్యాలెండరు ఆవిష్కరణ, వితరణ కార్యక్రమంలో సతీష్ బాబు, రమేష్ బాబు, ప్రభాకర్ , శివకుమార్, మహ మ్మద్ అలీ , తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం ప్రచారం..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఒడిసి ఎస్సీకాలనీలో సోమవారం ఐటిడిపి యువ నాయకులు, తెదేపా సీనియర్ నేత లు పుట్టపర్తి నియోజ కవర్గ టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూ ర రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపిం చాలని ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్, పథకాల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగు తుందని, అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఈ ప్రాంత అభి వృద్ధికి తోడ్పాటు అందించాలని వారు ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, షబ్బీర్, ఐ టిడి పి యువ నాయకులు జస్వంత్, ఆంజనేయు లు, మధు, తరుణ్, మోహన్ కుమార్, నరేంద్ర పాల్గొన్నారు.

## ఒంటిపూట బడుల పని వేళలను మార్చాలి

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : జిల్లాలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోద వుతున్నందున ఒంటి పూట బడుల నిర్వ హణ వేళలు మార్చా లని సోమవారం ఎస్టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు హరి ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ కంటే రెండు మూడు డిగ్రీల అధిక ఉష్ణోగ్రత నమోదవుతున్నదని, వడగాలులు వీచే అవకాశముందని హెచ్చరిస్తున్న నేప థ్యంలో విద్యార్థులు వడదెబ్బ బారినపడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా పాఠ శాలలను ఉదయం 7:30 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించేలా పని వేళలను మార్చాలని డిమాండ్ చేశారు. వార్షిక పరీక్షల పని వేళలను ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వ హించేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

నల్లచెరువు, మేజర్ న్యూస్ :నల్లచెరువు మండల కేంద్రంలోని కదిరి– మదనపల్లి రోడ్డు లోని హెచ్ పి పెట్రోల్ బంక్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా బ్లాక్ కలర్ స్కార్పియో తనకల్లు వైపు నుంచి రాగా దానిని చెక్ చేసి అందులో ఉన్న 80 హైవార్డ్స్ విస్కీ 90 ఎం.ఎల్, ఓల్డ్ అడ్మిరల్ మూడు ఫుల్ బాటిల్ ను సిజ్ చేసి ఎన్ పి కుంట మండలం ఎదురుదోనకు చెందిన డ్రైవర్ ఈశ్వరయ్య చలపతి అరెస్ట్ చేసినట్లు ఎస్సై లింగన్న తెలిపారు. ముద్దాయి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.